
# ప్రతీకారం



## మీర్జా అఫ్సర్ బేగ్

జస్టిస్ పరంధామయ్య ఇంట్లో పెళ్లికళ ఉట్టిపడుతోంది. కారణం ఆ రోజు శ్వేతకి పెళ్లి చూపులు. శ్వేత పరంధామయ్య గారి గారాలపట్టి. ఇంట్లో నౌకర్లు హడావుడిగా ఇల్లు సర్దుతున్నారు. పరంధామయ్య ధర్మపత్ని జానకి వంట గదిలో వంట మనిషి చేత పిండివంటలు వేయిస్తూ నానా హైరానా పడిపోతోంది. అప్పటికే సాయంత్రం నాలుగు కావస్తోంది. ఇక కేవలం రెండు గంటలుంది వాళ్లు రావడానికి. పరంధామయ్య పెద్ద కొడుకు మనోహర్‌ని వెళ్లి పళ్లు ఫలహారాలు తీసుకు రమ్మని బజారుకు పురమాయించారు. ఆరు అయింది. వాళ్లు రానే వచ్చారు.

గుమ్మం దగ్గర నిలబడ్డ పరంధామయ్యని చూసి "నమస్కారం అన్నయ్యగారూ" అంది రమణమ్మ.

రమణమ్మకి యాభై ఏళ్లుంటాయి. పెళ్ళి కొడుకు అరుణ్‌కి చిన్నప్పుడే తండ్రి పోయాడు. తండ్రిలేని లోటు తెలియకుండా రమణమ్మ అరుణ్‌ని చాలా గారాబంగా పెంచింది.

ప్రతి నమస్కారం చేసి, పరంధామయ్య అందరిని లోపలికి ఆహ్వానించి అందరూ కూర్చున్న తరువాత తను కూడా ఓ సోఫాలో కూర్చుని, కాబోయే అల్లుడు వైపు తదేకంగా చూడసాగాడు. అరుణ్ మంచి అందగాడు. ఆ అందానికి తగ్గట్టు ఎత్తు. పైగా లక్షాధికారి. తన కూతురి అదృష్టానికి చాలా మురిసిపోయారు జస్టిస్ పరంధామయ్య.

అరుణ్ యం.బి.బి.యస్. పూర్తి చేసి ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టాడు. అరుణ్ వాళ్ల నాన్న వ్యాపారంలో చాలా గడించాడు. కొడుకుని చాలా గారాబంగా పెంచాడు. అరుణ్‌కి ఎనిమిదేళ్లప్పుడే వాళ్ల నాన్న కారు యాక్సిడెంట్‌లో పోయాడు.

ఆ తర్వాత కొడుకుని చాలా గారాబంగా పెంచింది రమణమ్మ. ఆ గారాబం వల్లనేమో అరుణ్ తన పద్నాలుగవ యేట ఒక తప్పు చేసాడు. అది తన భావి జీవితానికి పెద్ద అవరోధం అవుతుందని కలలో కూడా అనుకోలేదు.

రమణమ్మ పరంధామయ్య వైపు చూసింది వెంట్రుకలు తెల్లబడ్డాయి తప్ప ఎలాంటి మార్పు లేదు. తనని జడ్జిగారు గుర్తు పట్టలేదని లోలోపల సంతోషించింది.

ఇంతలో శ్వేతని ముస్తాబు చేసి తీసుకొచ్చి, అరుణ్ ఎదురుగా వున్న సోఫాలో కూచో బెట్టారు. రమణమ్మ శ్వేతని ఓసారి చూసి అరుణ్ వైపు చూసింది. అరుణ్ కూడా శ్వేతని చూసి తల్లివైపు చూశాడు. తల్లి కొడుకుల చూపులు కలుసుకున్నాయి. వాళ్ల చూపులు ఇక మన ప్రతీకారం నెరవేరినట్టే అని వున్నాయి. వాళ్ల చూపులకు అర్థం తెలిసుంటే తన కూతురి నిచ్చి పెళ్లి చేసేవాడు కాదు పరంధామయ్య. ఆ సమయంలో జానకితో ఏవో మాట్లాడు తున్నాడు. తరువాత శ్వేతని లోపలికి తీసుకెళ్లారు. నౌకర్లు పిండివంటలు, పళ్లు తెచ్చి టీపాయ్ మీద పెట్టి వెళ్లారు. జానకి వచ్చిన వారికి ప్లేట్లలో పెట్టి ఇచ్చింది. అందరూ తిన్న తరువాత టీ కలిపి ఇచ్చింది.

ముందుగా పరంధామయ్య— "ఇక కట్న కానుకల గురించి మాట్లాడుకుందాం" అని రమణమ్మ వైపు చూశాడు.

"మా అబ్బాయికి పోయిన వారం ఏ ఊరు నుంచి ఒక సంబధం వచ్చింది. ... రూపాయల కట్నం ఇస్తామన్నారు. కానీ అమ్మాయి మాకు నచ్చలేదు. అందుకే ఆ సంబంధం వదిలేశాం" అంది రమణమ్మ.

పరంధామయ్య జానకి వైపు ఓసారి చూసి "అలాగే... లక్ష రూపాయల కట్నం. మారుతి కారు కూడా ఇస్తాం" అని అనడంతో— రమణమ్మ— "మరి ఆలస్యం దేనికి నిశ్చితార్థం చేద్దాం" అని జానకి వైపు

చూసింది. సరేనన్నట్టు జానకి త పించి. పది సు రోజుల్లోనే ముహూర్తాలు పెట్టు కున్నారు.

పరంధామయ్య ఇంటిల్లిపాది ఆ రోజు వాలా సంతోషంగా వున్నారు. అరుణ్‌లాంటి అందగాడు తమ అల్లుడు కాబోతున్నాడని. శ్వేత ఆనందానికి పగ్గాల్లేవు. మనోహర్ అయితే తన ఫ్రెండ్స్ అందరిని ఆ శుభ సందర్భంలో పార్టీ ఇవ్వడానికి హోటల్‌కి తీసుకెళ్లాడు. శ్వేత ఫ్రెండ్సందరూ వాలా ఈర్ష్యగా వున్నారు. ఎందుకంటే సినీ హీరో లాంటి వాడు భర్త కాబోతున్నాడని.

అక్కడ... రమణమ్మ, అరుణ్ వాళ్లు పరంధామయ్య ఇంట్లో కంటె వెయ్యిరెట్లు సంతోషంగా వున్నారు. రమణమ్మ గత స్మృతుంలోకి జారిపోయింది.

దాదాపు పదిహేను సంవత్సరాల క్రితం... పరంధామయ్య మామిడి తోటలో రక్తం మడుగులో పడివున్న అరుణ్ గుర్తుకి వచ్చాడు. పరంధామయ్య మామిడి తోటలో కాపుకి వచ్చేసరికి అల్లరి పిల్లలు తోటలో దూరి కాయలన్నీ కోసుకుని వెళుతుండేవారు. తోట మాలిని ఆ యేడు కాయలన్నీ ఇంటికి రావాలని హెచ్చరించాడు పరంధామయ్య. ఆ తర్వాత రోజు పిల్లలు వచ్చి చెట్లెక్కి కాయలు కోసుకుని వెళ్ళిపోయారు తోటమాలికి అంద కుండా. ఇలా లాభం లేదనుకుని మరుసటి రోజు ఒక చెట్టు వెనక్కి నక్కి ఈ రోజు ఎలాగైనా ఒకడ్ని దొరక పుచ్చుకుని కొడితే తతిమ్మ వెధవలకు బుద్ధి వస్తుందని కర్ర తీసుకుని తన కనపడకుండా దాక్కున్నాడు పరంధామయ్య. పాపం అల్లరి పిల్లలు వాళ్లకేం తెలుసు— వాళ్లలో ఈ రోజు ఒకడి జీవితం నాశనమవుతుందని. ఎప్పట్లాగే వచ్చి చెట్లెక్కి కోసుకోసాగారు. అందులో అరుణ్ కూడా వున్నాడు. పరంధామయ్య ఇదే మంచి అదను అనుకుని చెట్టు వెనకనుంచి వచ్చి— "దిగం డ్రా... వెధవలు మీ పని చెప్తాను" అని గట్టిగా అరుస్తూ వాళ్లు ఎక్కిన చెట్ల వైపుకు రాసాగాడు. పరంధామయ్య రావడం చూసి వాలా పిల్లలు తప్పించుకోసాగారు. పరంధామయ్య దృష్టికి అరుణ్ మీద పడింది. అరుణ్ కూడా చెట్టు దిగసాగాడు. పరంధామయ్య దిగుతున్న అరుణ్ నడ్డిమీద బలంగా ఒక టిచ్చాడు.

అంతే...

ఆ దెబ్బకి తట్టుకోలేక అక్కడ్నించి జారి కిందపడ్డాడు.

పరంధామయ్య విచక్షణా రాహిత్యంగా కొట్టసాగాడు నడ్డిమీద. అల్లరి పిల్లలు తోటలో జరుగుతున్న దృశ్యాన్ని రమణమ్మకి తెలిపారు. రమణమ్మ హుటాహుటిన అక్కడికి వచ్చి ఒక గావుకేక పెట్టింది అరుణ్‌ని ఆ స్థితిలో చూసి. పరంధామయ్య ఆ కేక విని, కొడుతున్న వాడల్లా ఆగిపోయాడు. వెంటనే రమణమ్మ తన కొడుకుని అక్కున చేర్చుకుని విలపించసాగింది. పరంధామయ్య వైపు చూసి "పిల్లవాడ్ని కొట్టడానికి మీకు బుద్ధి లేదా..." అని ఏవేవో అరవ సాగింది. పరంధామయ్య కర్రని నేలకేసి కొట్టి విసావిసా ఇంట్లోకి వెళ్లిపోయాడు. అరుణ్‌ని రిక్షాలో వేసుకుని ఆసుపత్రికి తీసుకెళ్లింది. పది రోజుల తర్వాత అరుణ్‌ని డిశ్చార్జి చేస్తున్నప్పుడు డాక్టరు, రమణమ్మకి చెప్పాడు. అరుణ్‌కి నడ్డిమీద బలమైన గాయాల వల్ల ఇక జీవితంలో సంసార సుఖానికి పనికిరాడని... రమణమ్మకి తల గిర్రున తిరగసాగింది. డాక్టరు ఏవేవో చెప్తున్నాడు. బుర్రకి ఏది ఎక్కడం లేదు. మెదడు మొద్దుబారి పోయింది రమణమ్మకి ఆ మాటలు విన్న తర్వాత.

"ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు" అన్న అరుణ్ పిలుపుకి ఈ లోకంలోకి వచ్చింది రమణమ్మ.

"ఏం లేదు... నీకు జరిగిన అన్యాయానికి మనం ఎంత బాధ పడ్డామో... ఇప్పుడు ఆ పరంధామయ్య మనకంటే వెయ్యిరెట్లు బాధ పడాలి" అంది. అరుణ్ మొహం ఆ మాట వినేసరికి రంగులు మారాయి.

"నువ్వేం బాధపడకమ్మా... వెయ్యిరెట్లు ఏం ఖర్మ... లక్షరెట్లు బాధపడతాడు. మన దెబ్బకి ఎదురు లేదు" అని తనలో తనే నవ్వుకోసాగాడు.

● ● ● ●

ఇంతలో పెళ్లి కూతురిని అమ్మలక్కలు గదిలోకి నెట్టి వెళ్లిపోయారు. శ్వేత అరుణ్ వైపు చూసింది. ఏదో ఆలోచిస్తున్న వాడల్లా శ్వేత వైపు చూసి దీర్ఘంగా నిట్టూర్చాడు. శ్వేత తలుపు గడియ పెట్టి భయం భయంగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి అరుణ్‌కి కాస్త పక్కగా వచ్చి కూర్చుంది. శ్వేతకి గుండె గుబులు గుబులుగా వుంది.


శోభనపు గది సువాసనలు వెద జల్లు తోంది. డబుల్ కాట్ మీద పాల నురుగులాంటి దుప్పటి, రెండు తలగడలు, దుప్పటి మీద మల్లెపూలు... పక్కనే స్టూలు మీద పళ్లు ఫలహారాలు. ఆ పక్కనే అగరొత్తుల స్టాండు.

తల్లి చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. స్టూలు మీద వున్న పాలగ్లాసు చేతిలోకి తీసుకుని అరుణ్‌కి అందించింది. అరుణ్ పాలగ్లాసుని తీసుకుని స్టూలు మీదే పెట్టేసి, మంచం మీద వున్న దుప్పటి, తలగడ తీసుకుని నేల మీద పరుచుకుని పడుకున్నాడు. శ్వేతకి ఏమి అర్థం కాలేదు. అలా ఆలోచించుకుంటూనే తనకి తెలియకుం డానే నిద్రలోకి జారిపోయింది.

ఆ మరుసటి రాత్రి కూడా మొదటి రాత్రిలాగే అయ్యింది. శ్వేతకి ఏమీ అర్థం కావడంలేదు. మూడో రోజు రాత్రి అరుణ్‌ని పట్టుకుని అడగనే అడిగింది ఎందుకు అలా చేస్తున్నారని. అరుణ్ శ్వేత కళ్లలో కళ్ళు పెట్టి చూస్తూ, ఇక ఏ లాభం లేదనుకుని తన పద్నాలుగవ ఏట వాళ్ల మామిడి తోటలో జరిగింది జరిగినట్టు చెపుతుంటే శ్వేతకి తల రెండుగా చీలిపోతు న్నట్టు, మీద పిడుగులు పడుతున్నట్టు అనిపించింది. కుమిలి కుమిలి ఏడవసాగింది. తన యవ్వన అడవి కాచిన వెన్నెలయిందని బాధపడసాగింది.

తెలతెల వారుతుండగా వెళ్లి తండ్రిని లేపి రాత్రి తను విన్న విషయం తండ్రికి చెప్పింది శ్వేత. పరంధామయ్య ఆ సంగతి విని దిగ్గున మంచం మీద నుంచి లేచి కూర్చుని తను అల్లారు ముద్దుగా పెంచి తన కూతురి జీవితాన్ని తనే సర్వనాశనం చేశానని రోదించ సాగాడు. తను ఆ రోజు మామిడి తోటలో చావబాదింది తన అల్లుడు అరుణ్‌నా? అని కుమిలిపోసాగాడు పాపం. ■

## సంజయ్ ఉక్రోషం



మాధురి దీక్షిత్‌కు తనకు మధ్య ఏ విధమైన అఫైర్సు లేవని తామిద్దరూ కేవలం మంచి స్నేహితులమని గొంతు చించుకుని మరీ ప్రకటించాడు సంజయ్ దత్! అది నిజమే కాబోలు అనుకున్నవాళ్ళు కూడా లేకపోలేదు. మాధురి పెళ్ళి గురించి ఒక ఆంగ్ల పత్రికలో చూసి, వెంటనే ఉక్రోషం పట్టలేక ఆ పుస్తకాన్ని ముక్కలు ముక్కలుగా చింపి పారేసి, విసవిసా వెళ్ళిపోయాడట దత్!